

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 94 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 05, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# పేరొకరిది.. పెత్తమొకరిది

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



పేరొకరిది పెత్తనమొకరిది

వైద్య శాఖలో పైరవీల గోల

వృత్తి ధర్మానికన్నా పైరవీలకే పెద్దపీట

నిమ్స్ పెత్తనం మాకొద్దు..

కుట్ర పూరితంగానే డైరెక్టర్ నియామకం..

కాసులు పోసి పదవులు తెచ్చుకున్నారు..

సీనియారిటీకి ప్రాధాన్యత కరువు

నియమకాలు సంప్రదాయానికి విరుద్ధం..

భగ్గుమన్న ఎంఎన్జే లు..

ఎన్ఎన్జేలో కొనసాగుతున్న నాల్గవ రోజు నిరసనలు

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ బాధితులకు సేవలు అందించడంలో ఘనణీయమైన పేరు ప్రఖ్యాతలు సంపాదించిన ఎంఎన్జే వైద్య సేవలపై ఒక్కసారిగా అధికార పదవుల పెట్టుబడులు పెత్తనం చెలాయిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రంలో ఒకవైపు వైద్య సేవలు అంతంత మాత్రంగానే సాగుతుండగా క్యాన్సర్ బాధితులకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేని సేవలందిస్తున్న ఎన్ఎన్జే వైద్య ఆసుపత్రిపై నిమ్స్ అధికారుల చలాయింపు అధికార రూపంలో కొనసాగింప చేయడం పేద ప్రజలకు అందించబడుతున్న సేవలను అడ్డుపడడమే అన్నారు.ఏ ప్రభుత్వ వైద్య ఆస్పత్రులలోనైనా అధికారులను నియమించే ముందు సీనియారిటీని పరిగణలోనికి తీసుకోవడంతో పాటు అధికారులు నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిగణలోనికి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తు చేశారు.అలాంటి సందర్భంలోనే నిమ్స్ అధికారులు ఎంఎన్జే వైద్య ఆసుపత్రికి చెందిన అధికార పదవిని పైరవీలతో దక్కించుకొని ఆసుపత్రికి చెందిన సీనియర్ అధికారులతో పాటు సిబ్బంది మనోభావాలను పూర్తిస్థాయిలో దెబ్బతీయడం వల్ల దాని ప్రభావం పేద క్యాన్సర్ బాధితులైన పేద ప్రజలకు అందించబడుతున్న సేవలపై తప్పకుండా పడుతుందని గుర్తు చేశారు. ఇంతకాలం ఎంతో ఉన్నత సేవలు అందించిన సొంత వైద్య ఆసుపత్రికి చెందిన సీనియర్ వైద్య అధికారులు పరోక్షపు పెత్తనాలను చూసి తట్టుకోలేకపోతున్నారని దానిని వైద్యశాఖ మంత్రితోపాటు ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమన్నారు. సొంత సేవల కన్నా పోరుగు సేవలకే ప్రాధాన్యతను ఇస్తున్నట్లుగా ప్రస్తుతం ఎంఎన్జే ఆసుపత్రి ఇన్చార్జ్ డైరెక్టర్ నియామకం జరిగిందని

- మిగతా 2లో..

## రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు: సీఎం రేవంత్

నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం

మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక



7

## వేసవి కాలం అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

బాచుపల్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రంగనాథ్

వేసవిలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

ఏళ్లుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిద అవుతున్నాయన్న రంగనాథ్

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం హైడ్రాకు కట్టబెట్టాలని విజ్ఞప్తి



6


## ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు: కేటీఆర్

5

## హైదరాబాద్‌లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో కల్తీ నెయ్యి దందా గుట్టును రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం



2



## రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ

మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ అణచివేస్తోందన్న మంద కృష్ణ

మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్

సీడబ్ల్యూసీలో ఒక్క మాదిగ కూడా లేరని విమర్శ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు ఇవ్వాలి

**ఎంఆర్‌పీఎస్ - ఎంఎస్పీ ములుగు జిల్లా కమిటీ డిమాండ్**

**ములుగు, మంగపేట (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి రాసిన బహిరంగ లేఖపై తక్షణమే స్పందించాలని నాయకులు కోరారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు తెలిపారు. ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకుడు ఇరుగుపైడి మాదిగ, ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తమ ప్రకటన పత్రంలో మాదిగ జాతికి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ తల్లి ఒడిలాంటిదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తమ సభల్లో పేర్కొన్నారని తెలిపారు. అందువల్ల వారు చెప్పిన మాటలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ జిల్లా, రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు నెమలి నరసయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ, జిల్లా నాయకులు కాకి సతీష్ మాదిగ, బోడ రఘు మాదిగ, బొచ్చు సమ్మయ్య మాదిగ, బొమ్మకంటి రమేష్ వర్మ మాదిగ, ప్రతాపు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల లొంగుబాటుపై అమిత్ షాతో రేవంత్ రెడ్డి చర్చలు

**ఢిల్లీ పర్యటనలో డీజీపీతో కలిసి అమిత్ షాను కలిసిన రేవంత్ రెడ్డి**
**మావోయిస్టుల లొంగుబాటు, పరిణామాలపై చర్చించిన హోంమంత్రి, సీఎం**
**ఈ నెల 31న జరగనున్న మావోయిస్టు రహిత భారత్ కాన్ఫరెన్సుపై చర్చ**



**ఢిల్లీ, జై భీమ్ న్యూస్**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి పాల్గొన్నారు. మావోయిస్టుల లొంగుబాటు, ఆయా ప్రాంతాల్లోని పరిణామాలపై వారు చర్చించారు. ఈ నెల 31న జరగనున్న మావోయిస్టు రహిత భారత్ కాన్ఫరెన్స్ పై చర్చించారు. ఇటీవల కీలక మావోయిస్టు నేతలు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు ముఖ్య నాయకులు సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వివిధ అంశాలపై చర్చించారు. సచివాలయంలో లొంగిపోయిన వారితో జరిగిన చర్చను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల లొంగుబాట్లు మహారాష్ట్ర, తెలంగాణలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొన్నిరోజుల క్రితం దేవ్ జీ తదితర కీలక నాయకులు తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినప్పటికీ, కీలక మావోయిస్టు నాయకుడు గణపతి మాత్రం ఇప్పటి వరకు లొంగిపోలేదు.

## గ్రాండ్‌గా విజయ్-రష్మిక రిసెప్షన్

**హాజరైన సీఎం రేవంత్ రెడ్డి భార్య, చిరంజీవి, హరీశ్ రావు**
**హైదరాబాద్‌లోని హోటల్లో వేడుకగా రిసెప్షన్**
**హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి తదితరులు**
**సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన విజయ్, రష్మిక**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ, రష్మిత రిసెప్షన్‌కు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. గత నెల 26న వివాహ బంధంతో వీరిద్దరు ఒక్కటయ్యారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో జరిగిన రిసెప్షన్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భార్య గీత, మాజీ మంత్రులు హరీశ్ రావు, మల్లారెడ్డి, జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి తదితర రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. సినిమా పరిశ్రమ నుంచి చిరంజీవి, వెంకటేశ్, అక్కినేని నాగార్జున దంపతులు, నాగచైతన్య, రామ్ చరణ్ దంపతులు, నాని కుటుంబం, నవీన్ పోలిశెట్టి, దర్శకుడు సుకుమార్ కుటుంబం, నిర్మాత దిల్ రాజు ఫ్యామిలీ, నమ్రతా శిరోద్కర్, రాధికా శరత్ కుమార్ దంపతులు, నటి కీర్తి శెట్టి, నటుడు రవితేజ తదితరులు హాజరయ్యారు. రిసెప్షన్‌లో విజయ్, రష్మికలు సంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. చేతిలో చెయ్యి వేసి ఈ జంట రిసెప్షన్ వేదిక మీదకు వచ్చింది. తొలుత అతిథులను పలకరించి, ఆ తర్వాత సెలబ్రేషన్స్‌లో పాల్గొంది.



# పేరొకరిది పెత్తనమొకరిది

మొదటి పేజీ తరువాయి

అదంతా కేవలం ఏకపక్షంగా అధికార హోదాను దక్కించుకోవడం కోసం జరిగిన ప్రక్రియగా ఆసుపత్రి సిబ్బంది భావిస్తున్నారన్నారు.ఒక అధికారికి ఒకే పదవి ఉండాలన్నది ఎంత సత్యమో ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరంగా ఉందన్నారు.ప్రస్తుతం ఎంఎన్జే ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా కొనసాగుతున్నాయో వాటిని గుర్తించకుండా ప్రభుత్వం, మంత్రి,ఇలా మధ్యస్థంగా వైద్య అధికారుల మధ్య చిచ్చురగిలేయడం ఏమాత్రం మంచిది కాదన్నారు.ఎంఎన్జ్ ఇన్చార్జ్ డైరెక్టర్ నియామకంపై ప్రభుత్వం, సంబంధిత శాఖ మంత్రి,పునరాలోచన చేయడంతో పాటు సవరణ చేస్తూ సొంత వైద్య ఆసుపత్రికి చెందిన సీనియర్ అధికారులను సీనియర్ వైద్యులను పర్మనెంట్ డైరెక్టర్లుగా నియమిస్తూ పేద ప్రజలకు అందించబడుతున్న క్యాన్సర్ సేవలను అభివృద్ధి పరచాలని కోరారు.

### డైరెక్టర్ నియామకంపై భగ్గుమంటున్నా నిరసనలు..

రాష్ట్రంలో ఏకైక ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిగా పేరుగాంచిన మెహదీ నవాజ్ జంగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ, రీజనల్ క్యాన్సర్ సెంటర్ (ఎంఎన్జే) లో డైరెక్టర్ నియామకంపై మొదలైన వివాదం రోజురోజుకు ముదురుతోంది. నిమ్స్‌కు చెందిన డాక్టర్ సదాశివాన్ని ఇన్‌చార్జి డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఎంఎన్జే వైద్యులు, సిబ్బంది చేపట్టిన నిరసనలు బుధవారం నాల్గవ రోజుకు చేరాయి. “నిమ్స్ పెత్తనం మాకొద్దు.. ఎంఎన్జేలోనే సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వాలి” అంటూ వైద్యులు నినాదాలు చేశారు.డైరెక్టర్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ టీజీజీడీఏ యూనిట్--2 ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ నిరసన తెలిపారు. ఎంఎన్జేలో ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న సీనియర్ వైద్యులను పక్కనపెట్టి బయట సంస్థకు చెందిన అధికారిని ఇన్‌చార్జి డైరెక్టర్‌గా నియమించడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం సంస్థ సంప్రదాయాలకు విరుద్ధమని, సీనియారిటీ ప్రమాణాలను పూర్తిగా పక్కనపెట్టినట్లు ఉందని పేర్కొన్నారు.ఎంఎన్జే లేదా డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోనే అనుభవజ్ఞులైన సీనియర్ ప్రొఫెసర్లు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్లు ఉన్నప్పటికీ వారిని పక్కనపెట్టి నిమ్స్ అధికారిని నియమించడం వల్ల సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి నెలకొందని వైద్యులు తెలిపారు. సంస్థ పరిపాలనలో బయటి సంస్థల జోక్యం పెరగడం ఎంఎన్జే స్వతంత్రతకు విఘాతం కలిగిస్తుందని కూడా వారు అభిప్రాయపడ్డారు.”మా సమస్యలను మేమే పరిష్కరించుకుంటాం.. ఎంఎన్జేలో పనిచేస్తున్న సీనియర్ వైద్యులను గుర్తించకుండా నిమ్స్ అధికారులను తీసుకురావడం సరికాదు” అంటూ నిరసనకారులు గళమెత్తారు. ఈ నిర్ణయం వల్ల సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది మనోధైర్యం దెబ్బతింటోందని, ఇది కొనసాగితే పరిపాలనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సందర్భంగా టీజీజీడీఏ కేంద్ర బృందం కొత్తగా నియమితులైన ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ సదాశివుడిని కలిసి తమ అసంతృప్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి, సంస్థలోనే అర్హత మరియు సీనియారిటీ కలిగిన వైద్యుడిని డైరెక్టర్‌గా నియమించాలని వారు కోరారు. సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వకపోతే నిరసనలను




మరింత ఉధృతం చేస్తామని కూడా హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో టీజీజీడీఏ కేంద్ర అధ్యక్షుడు డాక్టర్ నరహరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లల్లూ ప్రసాద్, డాక్టర్ దీన్‌దయాల్, డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ సిద్ధిపేట రామేశ్, ఉస్మానియా యూనిట్-2 అధ్యక్షుడు డాక్టర్ వినోద్, ఎంఎన్జే సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రమేష్, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ చికిత్సకు కీలక కేంద్రంగా ఉన్న ఎంఎన్జేలో పరిపాలనా స్థిరత్వం అవసరమని, ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని సిబ్బంది కోరుతున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తూనే తమ నిరసన కొనసాగుతుందని వైద్యులు తెలిపారు.అయితే ఈ వివాదంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అవసరమైతే పెద్దఎత్తున ఆందోళనలకు కూడా సిద్ధమని ఎంఎన్జే వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## రాహుల్ గాంధీకి మంద కృష్ణ మాదిగ లేఖ

**మాదిగ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ అణచివేస్తోందన్న మంద కృష్ణ**
**మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్**
**సీడబ్ల్యూసీలో ఒక్క మాదిగ కూడా లేరని విమర్శ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గాన్ని రాజకీయంగా అణచివేస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి మాదిగలకు పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేకుండా చేసేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. మాదిగలకు రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన మాదిగ సామాజిక వర్గ నేతకు కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా మాదిగలకు టికెట్లు ఇవ్వలేదని, ఫలితంగా ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణ నుండి మాదిగల గొంతు వినిపించే వారే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఒక్క మాదిగ కూడా లేకపోవడం వారి పట్ల పార్టీకి ఉన్న వివక్షకు నిదర్శనమని మంద కృష్ణ విమర్శించారు. మాదిగలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారే తప్ప, పదవుల్లో తగిన వాటా ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు.

## మందు తాగి దురుసుగా ప్రవర్తించిన సినీ దర్శకుడి కుమారుడిపై కేసు నమోదు

**బంజారాహిల్స్ లో డైరెక్టర్ మణిశంకర్ కుమారుడు ప్రేమ్ శంకర్ డ్రంకెన్ డ్రైవ్**
**ఛార్జింగ్ అయిపోవడంతో రోడ్డు మధ్యలోనే ఆగిపోయిన కారు**
**పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వైనం**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో మద్యం మత్తులో ట్రాఫిక్ హోంగార్డుపై దురుసుగా ప్రవర్తించిన సినీ దర్శకుడి కుమారుడిపై కేసు నమోదైంది. ప్రముఖ దర్శకుడు మణిశంకర్ తనయుడు ప్రేమ్ శంకర్ తన ఎలక్ట్రిక్ కారులో ప్రయాణిస్తుండగా, బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 వద్ద కారు బ్యాటరీ ఛార్జింగ్ అయిపోయి రోడ్డు మధ్యలోనే ఆగిపోయింది. రాత్రి వేళ కావడంతో దీనివల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును పక్కకు జరిపేందుకు సహకరించాలని అక్కడే ఉన్న ట్రాఫిక్ హోంగార్డు మన్యం కోరగా, కారులో ఉన్న ప్రేమ్ శంకర్ సహకరించకుండా మద్యం మత్తులో అసభ్యంగా ప్రవర్తించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేసేందుకు హోంగార్డు ప్రయత్నించగా నిరాకరించి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు. పోలీసులు టోయింగ్ వాహనం తెప్పించి కారును తొలగించేందుకు ప్రయత్నిస్తుండగా ఆయన అక్కడి నుంచి పరారయ్యేందుకు ప్రయత్నించారు. చివరకు పోలీసులు అతడిని పట్టుకుని బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించగా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన ప్రేమ్ శంకర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు ఇవ్వాలి

**ఎంఆర్‌పీఎస్ ఎంఎస్పీ ములుగు జిల్లా కమిటీ డిమాండ్**



**ములుగు, మంగపేట (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ ములుగు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి రాసిన బహిరంగ లేఖపై తక్షణమే స్పందించాలని నాయకులు కోరారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు తెలిపారు. ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జాతీయ నాయకుడు ఇరుగుపైడి మాదిగ, ఎంఆర్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తమ ప్రకటన పత్రంలో మాదిగ జాతికి సంపూర్ణ న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ తల్లి ఒడిలాంటిదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తమ సభల్లో పేర్కొన్నారని తెలిపారు. అందువల్ల వారు చెప్పిన మాటలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగ సామాజిక వర్గానికి రాజ్యసభ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ -- ఎంఎస్పీ జిల్లా, రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి, ఎంఈఎఫ్ జిల్లా నాయకుడు నెమలి నరసయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ, జిల్లా నాయకులు కాకి సతీష్ మాదిగ, బోడ రఘు మాదిగ, బొచ్చు సమ్మయ్య మాదిగ, బొమ్మకంటి రమేష్ వర్మ మాదిగ, ప్రతాపు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా కల్తీ నెయ్యి స్వాధీనం

**బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో కల్తీ నెయ్యి దందా**
**గుట్టును రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు**
**460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగర నడిబొడ్డున సాగుతున్న కల్తీ నెయ్యి దందా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. బంజారాహిల్స్ పరిధిలోని ఒక నివాస ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ వ్యవహారంపై అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పోలీసులు సుమారు 460 కిలోల కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ. 18.26 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ఉన్న నకిలీ ప్యాకెట్లు, సీళ్లు, ప్యాకేజింగ్ యంత్రాలను పోలీసులు సీజ్ చేశారు. వినియోగదారులను మోసం చేసేలా ఈ ప్యాకేజింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. తక్కువ ధరకు వచ్చే నూనెలు, రసాయనాలు కలిపి ఈ నెయ్యిని తయారు చేస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. స్వాధీనం చేసుకున్న నెయ్యి నమూనాలను ల్యాబ్ పరీక్షల కోసం పంపిన అధికారులు, నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# కాకతీయ యూత్ క్లబ్ ఆట స్థలాన్ని కబ్జా కోరుల నుండి విడిపించండి

### కాకతీయ యూత్ గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున

**(కేసముద్రం జై భీమ్ న్యూస్)**

4-3-2026రోజున కేసముద్రం తాసిల్దార్ గారిని కలిసి కాకతీయ యూత్ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాకతీయ యూత్ గౌరవ అధ్యక్షులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. మా గ్రామానికి చెందిన వారందరమూ కలిసి 1976 సంవత్సరంలో కాకతీయ యూత్ క్లబ్ ని ఏర్పాటు చేసుకొని 200 మంది సభ్యులు కలిసి (1070/1989 )రిజిస్ట్రేషన్ చేసుకున్నాము. మా క్లబ్ కి ఆటస్థలం కాలి జాగా ఒక గదిలో సహా 39 గుంటలో సర్వే నెంబరు 323 ఇల్లు నెంబరు 2- 68/6 గల దానిని పాల్వాయి రాగోత్తం రెడ్డి తండ్రి ధర్మారెడ్డి కాట్రపల్లి అను ఇతను భూమిని మంగలి నారాయణ దగ్గర కొనుగోలు చేసి మా కాకతీయ క్లబ్ కి ఆటస్థలం నిమిత్తం దానం ఇవ్వడం జరిగింది. 1976 సంవత్సరం అప్పటినుండి ఈరోజు వరకు పట్టాలో పహానిలో ఆ భూమిపై మా క్లబ్ వాళ్ళ పై పేరు ఉండి ఆటస్థలం గా వినియోగించుకుంటూ అన్ని ప్రభుత్వ రుసుములో గ్రామపంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నాము అయితే ప్రస్తుతం ఈ భూమిని జల్లే యాకాంబరం తండ్రి అంజయ్య, జల్లే రవీందర్ తండ్రి సాలయ్య, జల్లే విజేందర్ తండ్రి ఆమోసు, జల్లే అనీల్ తండ్రి సంజీవ =/శీ కాట్రపల్లి అనువారు మా కాకతీయ యూత్ ఆట స్థలాన్ని 24- 2- 2026 రోజున కబ్జా చేసి పిల్లర్ బోశీధాలు తీసుకున్నారు. దాంతో మేము అందరం ఆట స్థలశీ దగ్గరికి వెళ్లి ఆపినాము. మా యూత్ ఆట స్థలశీలో పిల్లర్ బొందలు తీయకండి అని చెప్పినందుకు మేము అలాగే తీస్తాము మా కుల సంఘానికి ఫంక్షన్ నిర్మించుకుంటాము అని చెప్పుకుంటూ ఒకవైపు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ ముసుగులో మా ఆట స్థలాన్ని మొత్తం కబ్జా చేశారు. వారి స్వార్థం కోసం బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని తాళ్లతో కట్టి ఇష్ట రీతి గా గుంజుకొని వచ్చి మోకాళ్ళ లోతు మా ఆట స్థలశీ లో పెట్టి అంబేద్కర్ గారిని అవమానపరచడం జరిగింది. ఆట స్థలశీ లో మీరు మమ్మల్ని ఏం చేసుకుంటారో చేసుకోశీడి. పై వారందరూ ఎస్సీ కాలనీ మహిళలను అందరిని మా పైకి ఉసిగొలుపుతూ నానా బూతులు తిట్టిపిస్తూ మా పైకి కొట్టడానికి రావడం జరిగింది. మా యూత్ స్థలంలో మేము మొరం పోస్తుంటే ఆపి మాపై దాడి చేయడానికి ప్రయత్నం చేశారు. మా యూత్ ఆటస్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని మా ఆట స్థలాన్నీ కబ్జా కోర్ల నుండి కాపాడాలని స్థానిక తహసిల్దార్ గారిని కోరడం జరిగింది. తహసిల్దార్ గారు సానుకూలంగా స్పందించి మీ గ్రౌండ్ ని మీకే ఉంచే విధంగా ఆ గ్రౌండ్లో ఎలాంటి పనులు కానీ ఇతర వ్యక్తులు రాకుండా చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నల్లగొప్పుల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, యూత్ క్లబ్ సభ్యులు నారాయణ గారు, గంగ పురం రవి ఎదురబోయిన శ్రీకాంత్, బూర సురేష్, గడ్డం రాజు, కట్ట యాకయ్య మాధవ పెద్ది రాజేష్ రెడ్డి, బేతు సురేందర్, ఇట్లు కాకతీయ యూత్ అసోసియేషన్ కాట్రపల్లి గడ్డం నాగార్జున గౌరవ అధ్యక్షులు.





# పెళ్లి సంబరాన్ని సేవగా మార్చిన హీరో..

### విజయ్ దేవరకొండ గొప్ప నిర్ణయం

**(అచ్చంపేట జై భీమ్ న్యూస్)**

సెలబ్రిటీలు పెళ్లి తర్వాత (విదేశీ హనీమూన్లు, (లగ్జరీ ట్రిప్స్ ) చేసుకుంటూ వేడుకలు జరుపుకోవడం సాధారణమే. కానీ యువ నటుడు( విజయ్ దేవరకొండ) మాత్రం విభిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నారు. తన వ్యక్తిగత ఆనందాన్ని సమాజ సేవగా మార్చుతూ నిజమైన హీరో అనిపించుకున్నారు. తన స్వగ్రామ అభివృద్ధి కోసం స్థాపించిన( దేవరకొండ ఫౌండేషన్ ) ద్వారా ఆయన ఒక గొప్ప ప్రకటన చేశారు. తన గ్రామంలోని 44 పాఠశాలల్లో చదువుతున్న 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు (ఆర్థిక సహాయం) అందజేయనున్నట్లు తెలిపారు. ఇది కేవలం డబ్బు సహాయం మాత్రమే కాదు...( విద్య) ద్వారా భవిష్యత్తును నిర్మించాలనే మహత్తర సంకల్పం. ఇప్పటి కాలంలో చాలామంది వ్యక్తిగత వేడుకలను ఆడంబరంగా జరుపుకుంటారు. కానీ విజయ్ దేవరకొండ తన పెళ్లి సంబరాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చడం నిజంగా అభినందనీయం. ఆయన చేసిన ఈ నిర్ణయం యువతకు ఒక సందేశం ఇస్తోంది నిజమైన సెలబ్రేషన్ అంటే సమాజానికి మేలు చేయడం. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి అడుగులు వేయడం ద్వారా ఆయన (గ్రామీణ విద్య) అభివృద్ధికి తోడ్పడుతున్నారు. ముఖ్యంగా 9వ, 10వ తరగతులు విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ. ఈ దశలో ఆర్థిక సహాయం లభించడం వారి చదువులో పెద్ద మార్పు తీసుకురాగలదు. విజయ్ దేవరకొండ తీసుకున్న ఈ నిర్ణయం ఆయనను కేవలం ఒక స్టార్‌గా కాకుండా, (ఒక నిజమైన జెంటిల్మన్) గా నిలబెట్టింది. వ్యక్తిగత ఆనందాన్ని సమాజంతో పంచుకోవడం అంటే ఇదే అని చెప్పాలి. ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా మారాలి. ఈ సమాచారం( విజయ్ దేవరకొండ) స్థాపించిన (దేవరకొండ ఫౌండేషన్) ద్వారా 44 పాఠశాలల 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రకటించిన విషయంపై ఆధారపడి ఉంది.




# అంతర్గత రిజర్వేషన్లు కల్పించకుంటే పోరాటం తప్పదు

### ఆదిజాంబవా జనసంఘం హెచ్చరిక

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీలో అంతర్గత రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఆదిజాంభవ జనసంఘ బెంగళూరు తూర్పు తాలూకా అధ్యక్షుడు డాక్టర్ వి.కృష్ణమూర్తి మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. మహదేవపుర నియోజకవర్గంలోని దిన్నూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కర్ణాటక ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో 2.85 లక్షలకు పైగా ఖాళీలు ఉన్నాయని, వీటిలో 56,000 పోస్టులను ప్రత్యక్ష నియామకం ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించారూ, ఇది ఉద్యోగార్థులకు ఆశను నింపిందని అన్నారు. అయితే, రిటైర్డ్ జస్టిస్ నాగమోహన్ దాస్ కమిషన్ ప్రకారం, షెడ్యూల్డ్ కులాలలో 17శాతం రిజర్వేషన్ అమలు చేయబడింది. పాత రిజర్వేషన్ విధానం కింద నియామకాలను అమలు చేయడానికి బదులుగా మాదిగ వర్గానికి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగ వర్గం సుమారు 35 సంవత్సరాలుగా అంతర్గత రిజర్వేషన్ల కోసం పోరాడుతోందని జనరల్ సెక్రటరీ బి.ఆర్. మాదేష్ అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం, జస్టిస్ నాగమోహన్ దాస్ కమిషన్ క్యాబినెట్ సమావేశంలో 17శాతం రిజర్వేషన్లను ఆమోదించింది. గవర్నర్ కూడా దీనికి అంగీకరించి సంతకం చేశారు, అయితే తన మంత్రివర్గం ఆమోదం మరియు గవర్నర్ ఆమోదాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం పాత 15శాతం రిజర్వేషన్ కింద పోస్టులను నియమించడం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ఎ. మాదేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎల్. మంజునాథ్, ఎ. గోపాల్, బి. వెంకటస్వామి, ఎస్. చంద్రశేఖర్, టి. అంజనప్ప, ఎం. నారాయణస్వామి, ఉపాధ్యక్షులు పి. మంజునాథ్, మునిరాజు వై. జాయింట్ సెక్రటరీ పి. మునేంద్ర, ఎన్. లోకేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎస్. పూజప్ప, ఎ. మునిరాజు పాల్గొన్నారు.



# సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్ నకిలీ సరుకులు స్వాధీనం

**(హైదరాబాద్ జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మార్చి 2, 2026న విశ్వసనీయ సమాచారంతో సీసీఎస్ స్పెషల్ క్రైమ్ టీమ్, గోషామహల్ మరియు అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి నకిలీ టీ పొడి, సర్ఫ్ పొడి మరియు గుడ్ నైట్ రీఫిల్స్ విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. నిందితులు గుజరాత్ నుంచి తక్కువ నాణ్యత గల పదార్థాలు, నకిలీ ప్యాకింగ్ కవర్లు భారీ తగ్గింపుతో కొనుగోలు చేసి, వాటిని అసలు బ్రాండ్ల పేరుతో గోషామహల్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్ ప్రాంతాల్లోని రిటైల్, హోల్‌సేల్ దుకాణాలకు తక్కువ ధరలకు సరఫరా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి 1,340 రెడ్ లేబుల్ టీ ప్యాకెట్లు, 100 తాజ్ మహల్ టీ ప్యాకెట్లు, 950 టైడ్ సర్ఫ్ ప్యాకెట్లు, 100 ఏరియల్ ప్యాకెట్లు, 300 వీల్ ప్యాకెట్లు, 550 సర్ఫ్ ఎక్సెల్ ప్యాకెట్లు, 3,600 గుడ్ నైట్ (45 మిల్లీ లీటర్ల) రీఫిల్స్, 9,500 నకిలీ ప్యాకింగ్ కవర్లు మరియు 75 కిలోల ముడి టీ పొడి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యల కోసం గోషామహల్ మరియు అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.






# ఏసీబీడబ్ల్యూవో ఇంట్లో కోట్లు

### ఏసీబీ సోదాల్లో దొరికిన నోట్ల కట్టలు, ఆభరణాల గుట్టలు



**(శ్రీకాకుళం జై భీమ్ న్యూస్)**

శ్రీకాకుళం జిల్లాలో ఓ అవినీతి అధికారి బాగోతం వెలుగులోకి వచ్చింది. మెస్ బిల్లుల మంజూరుకు లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో నరసన్నపేట వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి (ఏబీసీడబ్ల్యూవో) గడ్డి బాల ముకుందరావు నివాసాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. నరసన్నపేటతో పాటు సోంపేట విభాగానికి కూడా బాల ముకుందరావు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. వసతిగృహాల మెస్ బిల్లులు మంజూరు చేయడానికి, ప్రతి విద్యార్థికి రూ.15 చొప్పున వార్డెన్ల నుంచి ఆయన లంచం వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి 28న అధికారులు ఆయన కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, లెక్కల్లో చూపని రూ.1,84,070 నగదు పట్టుబడింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగానే తాజాగా శ్రీకాకుళం పట్టణంలోని బాల ముకుందరావుకు చెందిన రెండు ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు జరిపారు. ఈ సోదాల్లో రాజాం, శ్రీకాకుళం, కొత్తవలస సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని 4 స్థిరాస్తుల పత్రాలు, 322 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.75 కిలోల వెండి వస్తువులు, కొంత నగదు, ఒక కారు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు.

# హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు అసత్య ప్రచారంపై హెచ్చరిక

**హనుమకొండ, జై భీమ్ న్యూస్ :**

సామాజిక మాధ్యమాల్లో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై డిస్కౌంట్‌తో పరిష్కారం చేసుకోవచ్చనే అసత్య సమాచారం వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు స్పష్టీకరణ ఇచ్చారు. ఈ నెల 14వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను రాయితీతో (డిస్కౌంట్‌తో) క్లియర్ చేసుకోవచ్చని కొందరు వీడియోలు, పోస్టుల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. “అలాంటి ఏ ఉత్తర్వులు లేవు. ప్రభుత్వం లేదా పోలీస్ శాఖ నుంచి అధికారిక ప్రకటన రాలేదు” అని వారు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి అసత్య సమాచారం ప్రజలను గందరగోళానికి గురిచేస్తోందని, దీనిని నమ్మవద్దని, షేర్ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ చలాన్లు ఉన్న వాహనదారులు త్వరగా క్లియర్ చేసుకోవాలని సూచించారు. కొత్త మోటార్ వెహికల్స్ చట్టం (వీఎ ాంఫ్) అమలులోకి రాకముందే చలాన్లు పరిష్కరించుకుంటే మంచిదని, లేకపోతే వాహన నిలుపుదల, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, వాహన యజమాని పేరు మార్పు ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. “ట్రాఫిక్ రూల్స్ పాటించండి, ప్రమాదాలకు గురికాకండి. మీ వెనుక మీ కుటుంబం ఉంది… జాగ్రత్త!” అని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), హనుమకొండ సందేశంలో పేర్కొన్నారు. ఈ సమాచారం తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లోనూ (హైదరాబాద్, రాచకొండ వంటి) ట్రాఫిక్ పోలీసులు ఇచ్చిన ఫేక్ న్యూస్ అలర్ట్‌లతో సమానంగా ఉంది. అధికారిక ప్రకటనలు మాత్రమే నమ్మాలని సూచన.

# బ్లడ్ ప్లాస్మా వాహనంలో మద్యం సీజ్





**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ప్రమాద స్థితిలో రోగులకు అత్యవసరంగా బ్లడ్ ప్లాస్మా సరఫరా చేసే వాహనంలో ఖరీదైన మద్యం అక్రమంగా రవాణా చేస్తూ ఇద్దరిని ఎస్‌టీఎఫ్ అధికారులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న 24 గ్లెన్‌లివేట్ మద్యం బాటిళ్ల విలువ సుమారు ?1.70 లక్షలు అని అంచనా వేశారు. చింతల జైపాల్ రెడ్డి ఢిల్లీ--హైదరాబాద్ మధ్య బ్లడ్ ప్లాస్మా వాహనం నడుపుతుండేవాడు. ఢిల్లీలో తక్కువ ధరలకు లభించే ఖరీదైన మద్యం బాటిళ్లను కార్యాలయ అధికారులకు తీసుకువచ్చి ఇవ్వడమేకాక, తాను కూడా కమిషన్ తీసుకునేవాడని ఎస్‌టీఎఫ్ తెలిపింది. సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి గాగ్లాపూర్--నర్సాపూర్ హైవేపై తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు. ఈ కేసులో చింతల జైపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డిని అరెస్ట్ చేశారు. విన్నీ కుమార్, కనుగంటి తిరుపతి పై కూడా కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు. నిందితులు మరియు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem

# కొత్త రేషన్ కార్డ్ నిబంధనలు 2026 కొత్త నిబంధనలు - ముఖ్యాంశాలు



**(ఇండియా జై భీమ్ న్యూస్)**

(కేంద్ర ప్రభుత్వం ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన) కింద ఉచిత రేషన్ సౌకర్యాన్ని కొనసాగిస్తూనే, లబ్ధిదారుల గుర్తింపు కోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది: 100% డిజిటలైజేషన్: దేశవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డులన్నీ 100% డిజిటలైజ్ చేయబడ్డాయి. వీటిలో 99% పైగా కార్డులు ఇప్పటికే ఆధార్‌తో అనుసంధానమయ్యాయి. ఈ -కే వై సి తప్పనిసరి: రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడూ తప్పనిసరిగా ఈ -కే వై సి పూర్తి చేయాలి. ఇలా చేయని పక్షంలో, ఆ సభ్యుని పేరును కార్డు నుండి తొలగించే అవకాశం ఉంది. వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్): వలస కార్మికులు దేశంలో ఎక్కడైనా రేషన్ పొందేలా ఈ సదుపాయాన్ని మరింత బలోపేతం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు 200 కోట్లకు పైగా పోర్టబిలిటీ లావాదేవీలు నమోదయ్యాయి. స్మార్ట్ రేషన్ కార్డులు: ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పాత కార్డుల స్థానంలో ఉచితంగా కొత్త 'స్మార్ట్ రేషన్ కార్డుల'ను పంపిణీ చేసే ప్రక్రియ కూడా వేగవంతమైంది. ఈ - కే వై సి సులభతరం - ఎలా చేసుకోవాలి. ఈ -కే వై సి ప్రక్రియలో ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెరిఫికేషన్ కేంద్రాలను పెంచింది. లబ్ధిదారులు క్రింది పద్ధతుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు: 1. రేషన్ షాపుల ( ఫ్ పి స్ ) వద్ద : మీ సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి, అక్కడ ఉన్న ఈ-పోస్ (ఈ - పాస్ ) మిషన్ ద్వారా వేలిముద్రలు (బయోమెట్రిక్ ) వేసి ఈ -కే వై సి పూర్తి చేయవచ్చు. ఇది అత్యంత సులభమైన పద్ధతి. ఆన్‌లైన్ ద్వారా: మీ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ (పి డి స్ ) వెబ్‌సైట్ ద్వారా కూడా చేయవచ్చు: వెబ్‌సైట్‌లో 'ఈ - కే వై సి ఫర్ రేషన్ కార్డు' ఆప్షన్ ఎంచుకోండి. రేషన్ కార్డ్ నంబర్ మరియు ఆధార్ నంబర్ నమోదు చేయండి. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీ ని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి. మీ-సేవ / సచివాలయాల వద్ద : గ్రామ/వార్డు సచివాలయాల్లో లేదా మీ-సేవ కేంద్రాల్లో కూడా డాక్యుమెంట్లు సమర్పించి ఈ -కే వై సి అప్‌డేట్ చేసుకోవచ్చు. ఎవరికి మినహాయింప.. చిన్న పిల్లలు (ఐదేళ్ల లోపు వారు) బయోమెట్రిక్ సరిగ్గా పడని వృద్ధులు లేదా అనారోగ్యంతో ఉన్నవారు (వీరికి ప్రత్యామ్నాయ వెరిఫికేషన్ మార్గాలు అందుబాటులో ఉంటాయి). గమనిక: మీ రేషన్ కార్డులో సభ్యుల పేర్లు తొలగించబడకుండా ఉండాలంటే, ప్రభుత్వం విధించిన గడువులోగా ఈ -కేవైసి పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు సీటు కేటాయించాలని



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

తెలంగాణలోని 17 లోకసభ స్థానాలలో గతంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించలేదని వికారాబాద్ జిల్లా దోమ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు బొంపల్లి వెంకటేష్ మాదిగ అన్నారు. కనీసం ఏప్రిల్ లో ఖాళీ అవుతున్న రాజ్యసభలో అయినా కనీసం ఒక సీటు మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం జనాభా కలిగిన మాదిగల గొంతును దేశ రాజధానిలో వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం కల్పించాలని, సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గేతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. రాజ్యసభలో మాదిగలకు సీటు కేటాయించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు.

## ఇంటి పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంజుల లింబవాలి





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

బుధవారం రోజు బెంగళూరు నగరంలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గం మారతహళ్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దేవరబీసనహళ్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలని మహాదేవపుర నియోజకవర్గం ఎమ్మెల్యే మంజుల అరవింద లింబవాలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబావలి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 900 మందికి పైగా లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలని పంపిణీ చేశారు, దానికి కొనసాగింపుగా ఈరోజు నేను 147 మంది లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలని పంపిణీ చేస్తున్నాను మరియు మిగిలిన ఇంటి హక్కు పత్రాలని త్వరలో పంపిణీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగర్ మండల అధ్యక్షుడు శ్రీ శ్రీధర్ రెడ్డి, నాయకులు మరియు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీస్‌లతో సమానం

### మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



**కురవి. జై భీమ్ న్యూస్**

కురవి పోలీస్ స్టేషన్ నందు జరిగిన కురవి మండలం అన్ని గ్రామలా సర్పంచ్లు , కౌన్సిలర్ లతో సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత మరియు వాటిపై అవగాహనా కల్పించడం జరిగింది. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం అని, ఏదైనా నేరం జరిగి సీసీ కెమెరా లో రికార్డు ఐనప్పుడు కోర్ట్ లో ఆధారంగా పని చేస్తున్నది అని, సీసీ కెమెరా లు వున్న చోట నేరాలు తక్కువ జరుగుతాయి అని కాబట్టి అందరు గ్రామ సర్పంచులు విధిగా, తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కురవి ఎస్ఐ గంద్రాతి సతీష్, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నర్సంపేటలో జాతీయ సదస్సు

### పంటల అభివృద్ధిలో తాజా పురోగతులు, సవాళ్లపై చర్చలు



**నర్సంపేట (జై భీమ్ న్యూస్):**

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి గారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్), నర్సంపేట వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మార్చి 17, 2026న రాష్ట్ర ఉచ్చరిత శిక్షణ అభియాన్ (RUSA) సౌజన్యంతో Recent Advances in Plant Science: Issues and Challenges in Crop Improvement అనే అంశంపై ఈ జాతీయ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సదస్సు పూర్తి వివరాలను వివరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యా సంస్థలు ఇటువంటి జాతీయ స్థాయి సదస్సులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ సదస్సు ద్వారా సమకాలీన శాస్త్రీయ పరిణామాలను అవగాహన చేసుకుని సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ, జాతీయ సదస్సు ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి పెంపొందుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు, పరిశోధన పత్రాల ప్రదర్శనలు జరుగుతాయని వివరించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎమ్. రాంబాబు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరై తమ పరిశోధన పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. పంటల అభివృద్ధిలో ఎదురవుతున్న సవాళ్లు, ఆధునిక వృక్షశాస్త్ర పరిశోధనల తాజా పురోగతులపై లోతైన చర్చలు జరగనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్, సైన్స్ డీన్ ఆచార్య హనుమంతు నాయక్, కళాశాల అధ్యాపకులు శ్రీ కమలాకర్, డా. భద్రు, డా. సోమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సు వృక్షశాస్త్ర రంగంలో పరిశోధకులకు, విద్యార్థులకు మంచి అవకాశంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరిన్ని వివరాలకు కళాశాల వృక్షశాస్త్ర విభాగాన్ని సంప్రదించవచ్చు.

## కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగాధిపతికి గౌరవ పురస్కారం

**వరంగల్ (కేయూ జై భీమ్ న్యూస్):**




కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగాధిపతి డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ గారికి "భారత్ గౌరవ్ ఉగాది జీవిత సాఫల్య పురస్కారం" ప్రదానం చేయనున్నట్లు విశాఖపట్నం గ్లోబల్ ఫౌండేషన్ మెమోరియల్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. కృష్ణమూర్తి తెలిపారు. ఈ పురస్కారం మార్చి 14వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో అందజేయనున్నారు. డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ గారు చరిత్ర, టూరిజం మేనేజ్‌మెంట్ రంగాల్లో చేసిన కృషికి ఈ అవార్డు గుర్తింపుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ గారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఆయన సేవలు, అధ్యయనం, పరిశోధనలు విద్యార్థులకు, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అందరూ పేర్కొన్నారు. డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్ గారు కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ ఽ టూరిజం మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పురస్కారం ఆయన విద్యా రంగంలో చేసిన సేవలకు మరింత గుర్తింపు తెచ్చిపెడుతుందని విశ్వవిద్యాలయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

## ఎమ్మెల్యే నాగరాజుకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ మోహన్ గౌడ్, నేతలు



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని, బుధవారం నేతలతో కలిసి వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిగా ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శంకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మధు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్

### చార్జ్ తీసుకున్న అనంతరం జిల్లా ఎస్ పి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



**ములుగు. జై భీమ్ న్యూస్**

ములుగు పోలీస్ స్టేషన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ 2012 బ్యాచ్‌కు చెందిన ఎస్సై యు. ఉపేందర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విధుల స్వీకరణను తెలియజేస్తు మొక్కను అందించారు. ఎస్ ఐ ఉపేందర్ 2012 బ్యాచ్‌లో ఎస్సైగా తన తొలి పోస్టింగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో పనిచేశారు. అనంతరం ముత్తారం, మంథని, పెద్దపల్లి, సుల్తానాబాద్, జైపూర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. ఇటీవల రామగుండం టాస్క్ ఫోర్స్‌లో సేవలందించారు. విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసిన ఆయనను ములుగు పోలీస్ స్టేషన్ హౌస్ అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో సమర్థంగా పనిచేయాలని సూచించారు. జిల్లా ప్రజలతో సమన్వయం పాటిస్తూ నేరాల నియంత్రణలో కఠిన చర్యలు తీసుకుంటానని, పోలీస్-ప్రజల మధ్య విశ్వాసాన్ని నమ్మకాన్ని మరింత బలోపేతం అయ్యేలా

# విద్యుత్ ప్రమాద రహిత సంస్థగా ఎన్పీడీసీఎల్

**మన ప్రధమ కర్తవ్యం: సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**

**హన్మకొండ, 04 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఉత్తర మండల విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పరిధిలో "జీరో విద్యుత్ ప్రమాదాల నివారణ" లక్ష్యంగా ప్రతి ఉద్యోగి, క్షేత్రస్థాయి సిబ్బంది కంకణబద్ధులై పనిచేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి పిలుపునిచ్చారు. హసనపర్తి సబ్ డివిజన్ పరిధిలోని చింతగట్టు టౌన్ సెక్షన్‌లో నిర్వహించిన "లైన్ మెన్ డే" వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా సీఎండీ లైన్ మెన్ డే ప్రతిజ్ఞను అందరితో చేయించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ పనులు నిర్వహించే సమయంలో హెల్మెట్లు, గ్లౌజులు, సేఫ్టీ బెల్టులు, ఎర్త్ రాడ్లు వంటి భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని, భద్రతా పరికరాలు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు చేయరాదని స్పష్టం చేశారు. "మీ ప్రాణం మీ కుటుంబానికి మాత్రమే కాదు, సంస్థకు కూడా ఎంతో విలువైనది" అని పేర్కొంటూ అప్రమత్తతే రక్షణ అని అన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణలో భాగంగా ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లో





కూడా సేవలందించే లైన్ మెన్‌ల సేవలు సంస్థకు వెన్నెముక లాంటివని ఆయన కొనియాడారు. తీవ్ర ఎండలు, భారీ వర్షాలు, గాలివానలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే లైన్ మెన్‌ల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడంలో లైన్ మెన్‌లు మరియు ఓ అండ్ ఎం సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అభినందించారు. ప్రమాదాల నివారణకు సాంకేతికతను వినియోగించడం అవసరమని పేర్కొంటూ "ఎల్సీ యాప్" (ఎల్సీ యాప్) వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. లైన్ క్లియరెన్స్ (ఎల్సీ) తీసుకునే ప్రక్రియ పూర్తిగా ఈ యాప్ ద్వారానే జరగాలని, మాన్యువల్ పద్ధతులకు స్వస్తి పలకాలని సూచించారు. అలాగే వినియోగదారులు తమ ఇళ్లలో లేదా బయట స్వయంగా విద్యుత్ మరమ్మతులు చేయకూడదని, తప్పనిసరిగా అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్లనే సంప్రదించాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడినా లేదా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సమస్యలు ఉన్నా వెంటనే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎండీ ఓ అండ్ ఎం సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున (డిఈ, ఆపరేషనల్ రూరల్ హనుమకొండ), అనిల్ (డిఈ టు సీఎండీ), పి. అశోక్ (ఎడిఈ, ఆపరేషనల్ హసన్ పర్తి), ఏఈలు సత్యనారాయణ, శిరీష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో జాతీయ సదస్సు విజయవంతం

**"సమన్వయంతో విజయం సాధ్యం" - వైస్ ఛాన్సలర్**




**వరంగల్ (కేయూ జై భీమ్ న్యూస్):**

"సమన్వయంతో విజయం సాధ్యం" అంటూ కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ సైన్సెస్ అండ్ ఆర్ట్స్ విభాగాల డీన్ ఆచార్య బి. సురేష్ లాల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25, 26 తేదీల్లో విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు Integrating SDGs for Viksit Bharat – 2047: Achievements and Pathways" విజయవంతంగా ముగిసింది. సదస్సు ముగింపు సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులను అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ క్రింది విభాగాధిపతులు పాల్గొన్నారు: తెలుగు విభాగ అధిపతి డాక్టర్ ఎం. లింగయ్య, పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ సంకేనేని వెంకటయ్య, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ అధిపతి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, జర్నలిజం విభాగ అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్, సైకాలజీ విభాగ అధిపతి ఆచార్య వి. రామచంద్రం, ఎకనామిక్స్ విభాగ అధిపతి ఆచార్య బి. సురేష్ లాల్, లైబ్రరీ విభాగ అధిపతి డాక్టర్ బి. రాధిక రాణి ఇంగ్లీష్ విభాగ అధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, హిస్టరీ విభాగ అధిపతి డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్, ఈ సదస్సు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ూణ+ం)ను వికసిత్ భారత్ఏ2047 లక్ష్యంతో ఏకీకృతం చేసే విధంగా సాధించిన పురోగతి, భవిష్యత్ మార్గాలపై దృష్టి సారించింది. విభాగాల మధ్య సమన్వయం, సహకారంతోనే ఇటువంటి జాతీయ స్థాయి కార్యక్రమాలు విజయవంతమవుతాయని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. ఈ విజయవంతమైన సదస్సు కాకతీయ విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీ వేడుకల్లో భాగంగా నిర్వహించబడింది. అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థుల నుంచి విస్తృత ప్రశంసలు అందుకుంది.

## వరంగల్ జిల్లాలో "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026"

**జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 6న లాల్ బహదూర్ కాలేజీలో**




**వరంగల్ (వరంగల్ జై భీమ్ న్యూస్):**

కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ (MY Bharat) కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా స్థాయి "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026" పోటీలను లాల్ బహదూర్ కాలేజీలో ఫిబ్రవరి 6వ తేదీ (శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఛీూ) కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రిక (వాల్ మ్యాగజైన్)ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్. జ్యోతి, ఆచార్య వై. వెంకయ్య, లాల్ బహదూర్ కాలేజీ ఛీూ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎ. రఘువేందర్ రెడ్డి, ఎచ్. రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. వికసిత్ భారత్ఏ2047 లక్ష్య సాధనలో యువతను సక్రియంగా పాల్గొనేలా చేయడమే ఈ యూత్ పార్లమెంట్ లక్ష్యం. జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు, యువత తమ ఆలోచనలు, సూచనలు ప్రజాస్వామ్య వేదికపై పంచుకునే అవకాశం ఉంటుంది. ఈ పోటీలు యువతలో నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలు, పౌర బాధ్యతలు పెంపొందించడంలో సహకరిస్తాయి. విద్యార్థులు, యువకులు ఈ పోటీల్లో చురుకుగా పాల్గొనాలని ఆచార్య ఈసం నారాయణ పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మరిన్ని వివరాలకు కాకతీయ విశ్వవిద్యాలయం ఛీూ విభాగం లేదా లాల్ బహదూర్ కాలేజీని సంప్రదించవచ్చు. యువత భవిష్యత్ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

## వన్యప్రాణి వేటకు విద్యుత్ తీగలు... ముగ్గురిపై కేసు నమోదు

**మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి, 04 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**




వేమనపల్లి మండల పరిధిలో వన్యప్రాణి వేటకు పాల్పడిన ముగ్గురిపై అటవీ అధికారులు కేసు నమోదు చేశారు. నీల్వాయి రేంజ్‌కు చెందిన అటవీ శాఖ అధికారులు మంగళవారం అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించగా, వండిన మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా క్యాతనపల్లి గ్రామ శివారులోని పెద్దవాగు రెవెన్యూ భూమిలో విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణిని వేటాడినట్లు అధికారులు గుర్తించారు. విచారణలో నిందితులు తమ చర్యలను అంగీకరించినట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నెందుగూరి నారాయణ, గురుంధ్ల వసంత్, నిక్కురి బాపు అనే ముగ్గురిపై వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ -- 1972 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో నీల్వాయి రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్ హఫీజ?ద్దీన్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహిపాల్‌తో పాటు నీల్వాయి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు. అటవీ అధికారులు వన్యప్రాణుల వేట చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పన్ను చెల్లింపులో ఎలాంటి రీబెట్ అవకాశం లేదు

**కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఆస్తి, నల్లా పన్నులు చెల్లించి కార్పొరేషన్‌కు సహకరించాలి**

**బల్దియా రెవెన్యూ అధికారులతో పన్ను వసూళ్లపై సమీక్ష**



**హన్మకొండ, 04 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి (నల్లా) పన్ను చెల్లింపులపై ఎలాంటి రీబెట్ లేదా వడ్డీ మాఫీ ఉండదని హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ స్పష్టం చేశారు. నగర ప్రజలు కార్పొరేషన్‌కు బకాయిగా ఉన్న పన్నులను వెంటనే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం హన్మకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బల్దియా రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో పన్ను వసూళ్ల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్లలో వేగం పెంచాలని అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో జీహెచ్ఎంసీ మాదిరిగా పన్నులపై రీబెట్ అవకాశం ఉంటుందని కొందరు అపోహ పడుతున్నారని తెలిపారు. అయితే జీహెచ్ఎంసీ అమలు చేసే చట్టాలు, జీడబ్ల్యూఎంసీ అమలు చేసే చట్టాలు వేర్వేరుగా ఉంటాయని స్పష్టం చేశారు. అందువల్ల ఈ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి రీబెట్ లేదా వడ్డీ మాఫీ ఉండదని మరోసారి తెలియజేశారు. నగరానికి 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తిస్థాయిలో అందాలంటే ప్రభుత్వం నిర్దేశించిన పన్ను లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గతంలో పన్ను లక్ష్యాలను చేరుకోకపోవడం వల్ల కొన్ని మున్సిపాలిటీలకు నిధులు కోల్పోయిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం బల్దియా పరిధిలో సుమారు రూ.34 కోట్ల పన్ను బకాయిలు వసూలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున అధికారులు పూర్తిస్థాయిలో పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాలు, హోం గార్డుల సహకారం అందించబడుతుందని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించి వందశాతం వసూళ్లకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సంబంధిత ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆస్తి పన్నులతో పాటు నీటి (నల్లా) పన్నుల వసూళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, బిర్రు శ్రీనివాస్, సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, షహజాది బేగం, బాకం సంతోష్, ఐటి మేనేజర్ రమేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాకు స్పీకర్ నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: దానం నాగేందర్

**నెక్లెస్ రోడ్డులో జరిగిన హోలీ వేడుకల్లో పాల్గొన్న దానం నాగేందర్**

**స్పీకర్ నుంచి వ్యక్తిగతంగా నోటీసులు రాలేదని వెల్లడి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అనర్హత పిటిషన్లకు సంబంధించి తనకు ఎలాంటి నోటీసులు అందలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. స్పీకర్ నుంచి తనకు వ్యక్తిగతంగా నోటీసులు అందలేదని వెల్లడించారు. నోటీసులు రేపు అందే అవకాశం ఉందని అన్నారు. అయితే రేపో ఎల్లుండో తాను నేరుగా తన అభిప్రాయాన్ని స్పీకర్‌కు తెలియజేస్తానని అన్నారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి ఆయన కాసేపు హోలీ ఆడారు. అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో ఆయన అనర్హత పిటిషన్ అంశంపై మాట్లాడారు. తన చిన్ననాటి రోజులు గుర్తుకు వచ్చి యువతతో డ్యాన్స్ చేశానని తెలిపారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**



**హన్మకొండ, 04 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల పైకప్పులపై రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో ఈ పథకానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీ రెడ్‌కో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార వాహనం ద్వారా జిల్లాలోని గ్రామాలు, మండలాల్లో ప్రజలకు సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒక కిలోవాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునే వారికి రూ.30 వేల సబ్సిడీ, రెండు కిలోవాట్లకు రూ.60 వేల సబ్సిడీ, మూడు కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న సోలార్ వ్యవస్థలకు రూ.78 వేల వరకు సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా గృహ అవసరాలకు సరిపడే విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతో పాటు మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్‌కు అందించి అదనపు ఆదాయం పొందే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. ప్రజలు పర్యావరణానికి మేలు చేసే ఈ పథకాన్ని వినియోగించుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని కలెక్టర్ సూచించారు. పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రచార వాహనాలను పంపుతున్నామని, మహిళా సమాఖ్యల ద్వారా కూడా ప్రజలకు వివరాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, టీజీ రెడ్‌కో అధికారి మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. మధుసూదన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇవి మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలు: కేటీఆర్

**ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి**

**తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్**

**ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# మినీ మార్వెల్ - బేబీస్ డే అవుట్‌తో సందడి



తిరుమలగిరి(జై భీమ్ న్యూస్)

తిరుమలగిరిలోని పల్లవి మోడల్ స్కూల్‌లో చిన్నారుల కోసం నిర్వహించిన “మినీ మార్వెల్ -- బేబీస్ డే అవుట్” కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ప్రీ--ప్రైమరీ నుంచి రెండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, సమీప ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం చిన్నారుల నవ్వులు, కేరింతలతో కళకళలాడింది. పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినోదాత్మక ఆటలు, మినీ సైన్స్ మ్యాజిక్ ప్రయోగాలు, మ్యాజిక్ షో, జాయ్ రైడ్స్ చిన్నారులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాలల పిల్లలు కూడా ఇతర విద్యార్థులతో కలిసి అన్ని కార్యక్రమాల్లో భాగమై ఆనందంగా గడిపారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా పరస్పర స్నేహభావాన్ని పెంచుతాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వినోదంతో పాటు సామాజిక అనుబంధాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. చివరగా పిల్లల ఆనంద కేరింతల మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సమాజం మధ్య బంధాన్ని మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

# వేసవి కాలం అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**
**బాచుపల్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించిన రంగనాథ్**
**వేసవిలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**
**ఏళ్లుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిద అవుతున్నాయన్న రంగనాథ్**
**ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం హైడ్రాకు కట్టబెట్టాలని విజ్ఞప్తి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

వేసవి కాలం ప్రారంభమైనందున అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. హైదరాబాద్‌లోని బాచుపల్లిలో నిన్న భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ప్రధాన రహదారి వెంబడి పలు దుకాణాలు దగ్ధం కాగా, సుమారు రూ.5 కోట్ల నష్టం జరిగింది. ఈ ప్రమాద స్థలాన్ని రంగనాథ్ పరిశీలించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అందరూ అవగాహన పెంచుకోవాలని రంగనాథ్ సూచించారు. తనిఖీలు చేసినంత మాత్రాన అగ్నిప్రమాదాలను నియంత్రించలేమని అన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏంచేయాలనే వాటిని అందరూ పాటించినప్పుడే ఫలితాలు ఉంటాయని అన్నారు. ఏళ్లుగా కష్టపడి సంపాదించుకున్న ఆస్తులు ఒక్క ప్రమాదంతో బూడిద అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదం సంభవించిన ఒక్కో దుకాణంలో రూ.25 లక్షలకు పైగా ఫర్నీచర్ ఉందని నిర్వాహకులు చెబుతున్నారని, మొత్తం 22 దుకాణాలు కాలి బూడిద అయ్యాయని తెలిపారు. ఇది దుకాణ యజమానులకు తీరని నష్టమని ఆయన అన్నారు. నష్టపరిహారం రెవెన్యూ విభాగం చూసుకుంటుందని తెలిపారు. అయితే ప్రమాదాలు నివారించడానికి మనం జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తనిఖీలతో పాటు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పట్టించుకోని వారిపై చర్యలు తీసుకునే అధికారం హైడ్రాకు కట్టబెట్టాలని రంగనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తమ్ముడి ప్రీ వెడ్డింగ్ పార్టీ.. అందరికీ థ్యాంక్స్ చెప్పిన అల్లు అర్జున్

**అల్లు శిరీష్ ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్ వేడుక**
**హాజరైన అతిథులకు ధన్యవాదాలు తెలిపిన బన్నీ**
**సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఐకాన్ స్టార్**
**ప్రపంచవ్యాప్తంగా విషెస్ చెప్పిన వారికి కృతజ్ఞతలు**
**అల్లు ఫ్యామిలీ పేరుతో లేఖ విడుదల చేసిన అల్లు అర్జున్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. తన తమ్ముడు, హీరో అల్లు శిరీష్ వివాహ వేడుకలకు సంబంధించి తాజాగా జరిగిన ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్ గురించి బన్నీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ వేడుకకు హాజరై, కొత్త జంటను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ఆయన అల్లు కుటుంబం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. “మా పిలుపు మేరకు ప్రీ వెడ్డింగ్ రిసెప్షన్‌కు హాజరై, అందమైన జంటపై మీ ఆశీర్వాదాలు కురిపించిన వారందరికీ మా ధన్యవాదాలు. అలాగే ప్రపంచవ్యాప్తంగా నలుమూలల నుంచి శుభాకాంక్షలు పంపుతున్న వారి ప్రేమకు మా హృదయం నిండిపోయింది. మీ ఆప్యాయత, అనురాగాలకు థ్యాంక్స్” అని ‘అల్లు ఫ్యామిలీ’ తరఫున బన్నీ పేర్కొన్నారు. కాగా, అల్లు శిరీష్, నయనికా రెడ్డిల వివాహం మార్చి 6న జరగనుంది. ఈ పెళ్లి వేడుకల పట్ల మెగా అభిమానులు, సినీ వర్గాల్లో ఆసక్తి ఓ రేంజిలో ఉంది.

# సింబల్ ఆఫ్ జస్టిస్... లక్ష్మీ కట్ట

**బాధల్ని బలంగా మర్చి... వందల మందికి న్యాయం చేసిన మహిళ**
**(అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రత్యేక కథనం)**

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

సమాజంలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొని నిలబడిన మహిళలు చాలా అరుదుగా కనిపిస్తారు. అలాంటి వారిలో ఒకరు లక్ష్మీ కట్ట. పల్లెటూరి నుంచి వచ్చి సాధారణ మహిళగా ప్రారంభమైన ఆమె ప్రయాణం, నేడు వందల మందికి ఆదర్శవంతంగా మారింది. ఎన్నో జీవితాల్లో వెలుగు నింపి న్యాయ దేవతగా మారింది. “ఆడవాళ్లు కూడా స్వశక్తితో నిలబడగలరు” అనే సందేశం తన జీవితమే ప్రేరణ. మహిళలకు అండగా నిలిచి న్యాయానికి మారుపేరుగా నిలిచారు.

**కోనసీమ నుంచి న్యాయవాదిగా...**

లక్ష్మీ కట్ట 1975 జూలై 13న ప్రస్తుత కోనసీమ అంబేద్కర్ జిల్లాలో జన్మించారు. తండ్రి కుమార్ రావు, తల్లి సునీత. ఎగువ మధ్యతరగతి కుటుంబంలో పెరిగిన ఆమెకు చిన్నప్పటి నుంచే చదువులకు ప్రాధాన్యం ఇచ్చారు. పిల్లలు చదువుకొని సమాజంలో మంచి స్థానానికి చేరాలని తండ్రి ఆశపడేవారు. ఆ ఆశయమే ఆమెను ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది. నలుగురు సంతానం ఉన్న కుటుంబంలో పెరిగిన లక్ష్మీ కట్ట, తండ్రిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగారు. డిగ్రీ వరకు కోనసీమలో చదివిన ఆమె, ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో రాజమండ్రికి వెళ్లి ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. అనంతరం పీజీ చేసి, హైదరాబాద్‌లోని నల్సార్ విశ్వవిద్యాలయంలో ఫ్యామిలీ, డిస్ప్యూట్ రిలీజియస్ స్టడీస్‌లో ప్రత్యేక శిక్షణ పొందారు.

**సమాజాన్నే ఎదిరించిన ప్రేమ వివాహం**

సమాజంలో ఉన్న కుల భావాలు, అప్పటి పరిస్థితులను, అన్యాయాలను ప్రశ్నించాలనే ఉద్దేశంతో ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే ఆ సమయంలో కట్నం రాలేదనే కారణంతో అత్తవారితో వరకట్న వేధింపులకు కూడా గురయ్యారు. ఆ సంఘటనలు ఆమెను మొండిగా తయారు చేశాయి.





తాను సమాజంలో నిలబడాలని మరింత కసితో ముందుకు సాగారు.

**అవమానాల మధ్య మొదలైన న్యాయప్రస్థానం..**

2004లో న్యాయవాదిగా తన ప్రాక్టీస్‌ను ప్రారంభించారు. పల్లెటూరి నుంచి వచ్చిన కారణంగా భాషపై పట్టులేదని కొందరు తక్కువ చేసి మాట్లాడినా ఆమె వెనక్కి తగ్గలేదు. ఆ అవమానాలే ఆమెకు మరింత ధైర్యాన్ని ఇచ్చాయి. ఇప్పటికి ఆమెకు 22 సంవత్సరాల న్యాయ అనుభవం ఉంది. ఈ కాలంలో వందలాది కేసులు వాదించి, అనేక కుటుంబాలకు న్యాయం చేశారు.

**వ్యక్తిగత బాధలు... సమాజసేవకు మార్గం వేశాయి..**

ప్రాక్టీస్ మధ్యలో ఆరోగ్య సమస్యలు,తండ్రి, భర్త దూరమవ్వడం వంటి సంఘటనలు ఆమె జీవితంలో తీవ్ర బాధను మిగిల్చాయి. అయితే ఆ కష్టాలే ఆమెను మరింత బలంగా తీర్చిదిద్దాయి. “నా లాంటి బాధలు మరెవరూ అనుభవించకూడదు” అనే సంకల్పంతో బాధితులకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు.

**వందల కేసులు - ఉచిత సేవలు**

న్యాయవాదిగా పని చేస్తూనే మహిళలు, పేదలు ఎదుర్కొనే సమస్యలను దగ్గరగా చూశారు. అందుకే డబ్బు లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించడం ప్రారంభించారు. ఇప్పటివరకు ఆమె 150 నుంచి 200 కేసులు సెటిల్‌మెంట్ చేశారు. వందలాది కుటుంబ వివాదాలను పరిష్కరించారు. వేల మందికి కౌన్సిలింగ్ అందించారు. డిప్రెషన్, మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న వారికి ఆమె ఒక అక్కలా అండగా నిలిచారు.

**సమాజ సేవలో ముందంజ**

న్యాయ సేవలతో పాటు సామాజిక సేవలో కూడా ఆమె చురుకుగా పాల్గొంటున్నారు. అనాథాశ్రమాలు, దేవాలయాలు, మసీదుల వద్ద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అవసరమైన వారికి సహాయం చేస్తున్నారు. 2015లో “వనిత” కార్యక్రమం ద్వారా మహిళలకు ఉచిత న్యాయ సలహాలు అందించడం ప్రారంభించారు. యూట్యూబ్ ద్వారా కూడా కుటుంబ సమస్యలు, వ్యక్తిగత జీవిత సమస్యలపై మార్గదర్శనం చేస్తున్నారు. లక్ష్మీ కట్ట సేవలు కేవలం కోర్టు గదులకే పరిమితం కాలేదు. పేద పిల్లలకు బట్టలు, చదువు సహాయం, అనాధలకు ఆశ్రయం, ట్రాన్స్‌జెండర్ మహిళలకు కౌన్సిలింగ్, వంటి సేవల ద్వారా ఆమె సమాజానికి ఆదర్శంగా నిలిచారు. తన సంపాదనలో 25 శాతం చారిటీకి అందించి గొప్ప తనాన్ని చాటుకున్నారు.

**గౌరవాలు,పురస్కారాలు**

సమాజ సేవకు గుర్తింపుగా లక్ష్మీ కట్టకు పలు అవార్డులు లభించాయి. డాక్టరేట్ గౌరవం జీవిత సాఫల్య పురస్కారం మదర్ తెరెసా అవార్డు తెలుగు రత్న అవార్డు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ నుంచి గోల్డెన్ నంది అవార్డు ఈ అవార్డులు ఆమె సేవలకు వచ్చిన గుర్తింపుగా నిలిచాయి. రోజుకు సేవకే తన టైమ్ అంతా... తన బిజీ షెడ్యూల్ మధ్యలో కూడా ప్రతిరోజూ 2 నుంచి 3 గంటలు సామాజిక సేవకు కేటాయిస్తారు. ఎప్పుడు ఫోన్ చేసినా బాధితులకు స్పందించి సహాయం చేస్తారు. ఆశ్రయం లేని వారు, విద్య కోసం సహాయం కావాల్సిన వారు ఎవరైనా ముందుకొస్తే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటానని ఆమె చెబుతున్నారు.“ఆడవాళ్లు బలహీనులు కాదు” సమాజంలో ఎన్నో కష్టాలు ఎదురైనా వాటిని అధిగమించి నిలబడిన లక్ష్మీ కట్ట జీవితం మహిళలకు ప్రేరణగా నిలుస్తోంది.“ఆడవాళ్లు బలహీనులు కాదు. స్వశక్తితో ముందుకు వస్తే ఏ స్థాయికైనా చేరుకోవచ్చు” అని ఆమె జీవితం చెబుతోంది.

# ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు

**ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు**
**ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శ**
**ఐపీఎస్, ఐఏఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారన్న హరీశ్ రావు**
**రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున బదిలీ చేశారన్న హరీశ్ రావు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

# పరకాల నుంచే కొండా సురేఖ పోటీ చేస్తారు: కొండా మురళి

**పరకాల తమకు కంచుకోట అన్న కొండా మురళి**
**తన కుమార్తె సుస్మిత తనకంటే ధైర్యవంతురాలని కితాబు**
**కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని వెల్లడి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణ మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. గీసుగొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరలో పాల్గొన్న ఆయన, పరకాల నియోజకవర్గంపై తన పట్టును చాటుకుంటూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పరకాల నియోజకవర్గం తమకు కంచుకోట అని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కొండా సురేఖ పరకాల నుంచే పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. పరకాల రాజకీయాల్లో తమ కుటుంబానిదే పైచేయి అని ధీమా వ్యక్తం చేశారు. తన కుమార్తె కొండా సుస్మిత తనకన్నా చాలా ధైర్యవంతురాలని, ఎవరినైనా ఎదిరించే సత్తా ఆమెకు ఉందని కొనియాడారు. పార్టీ కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే సుస్మిత ఊరుకోదని, వారి కోసం ఎంతటి వారినైనా ఎదుర్కొంటుందని చెప్పారు. కార్యకర్తల రక్షణే ధ్యేయంగా ఆమె పని చేస్తోందని మురళి పేర్కొన్నారు.

# డప్పు కొట్టి, డ్యాన్సు చేసి.. జగ్గారెడ్డి హోలీ సంబరాలు

**సంగారెడ్డిలో హోలీ సంబరాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి**
**స్నేహితులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న జగ్గారెడ్డి**
**రామమందిరంలో ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తన స్నేహితులతో కలిసి సరదాగా స్టెప్పులు వేశారు. సంగారెడ్డిలో జరిగిన హోలీ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో స్నేహితులు, కార్యకర్తలతో ఆయన పాల్గొన్నారు. కళాకారులతో కలిసి డప్పు కొట్టారు. ఆ తర్వాత స్నేహితులతో కలిసి డ్యాన్సు చేశారు. స్థానిక రామమందిరం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఈ హోలీ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన చిన్నారులతో పాటు ఆయన చిన్ననాటి మిత్రులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. సంగారెడ్డి బైపాస్‌లో ఈ హోలీ వేడుకలు నిర్వహించారు. మరోవైపు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోయినపల్లిలోని తన నివాసంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. చిన్నారులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. తన చిన్ననాటి నుంచి హోలీ వేడుకలను ఎంతో ఆనందంగా జరుపుకుంటున్నానని మల్లారెడ్డి తెలిపారు.

# ఇవి అడ్రస్ లేని కంపెనీలా?: మంత్రి నారా లోకేశ్

విజయవాడ, జై భీమ్ న్యూస్

“గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్, ఆసిప్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు అడ్రస్ లేని కంపెనీలా? యువతకు ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు భూమిలిస్తే తప్పేంటి?” అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యర్థి పక్షాన్ని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీలో ఐటీ శాఖ పద్దులపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ.. 99 పైసలకే (రూపాయికి) భూమి కేటాయింపులపై టీమ్-11 తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. కేవలం రాజకీయ విద్వేషంతోనే మంచి కంపెనీలపై బురదజల్లుతున్నారని, కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ ఐటీ మ్యాప్‌లో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. ఐదేళ్లలో ఒక్క ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశాన్ని ఒక సవాలుగా తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్ల విలువైన 52 ఎంవోయూలు కుదుర్చుకున్నామని, తద్వారా 2.3 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు.

# కలప దుంగలో శ్రీవారి పాదాల ఆకృతి

**సినీ నిర్మాత చదలవాడ ఎస్టేట్‌లో అద్భుతం!**
**ఏషియన్ టింబర్ ఎస్టేట్స్‌లో కలప దుంగను కట్ చేస్తుండగా అద్భుతం**
**దుంగ రెండు ముక్కలపైనా స్పష్టంగా కనిపించిన శ్రీవారి పాదాల ఆకృతి**
**విషయం తెలిసి హుటాహుటిన చేరుకుని సాష్టాంగ నమస్కారం చేసిన చదలవాడ సోదరులు**
**అవి తమ ఇలవేల్పు పవిత్ర చరణాలేనని.. నిత్య పూజలు చేస్తామని వెల్లడి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ప్రముఖ సినీ నిర్మాత, ఏషియన్ టింబర్ ఎస్టేట్స్ అధినేత చదలవాడ శ్రీనివాసరావుకు సంబంధించి ఒక విశేష సంఘటన చోటుచేసుకుంది. ఇటీవల చెన్నైలో దివంగత ఎన్టీఆర్ నివాసాన్ని కొనుగోలు చేసి మ్యూజియంగా మారుస్తున్న చదలవాడకు, తాజాగా హైదరాబాదు, కొల్లూరులోని తన టింబర్ ఎస్టేట్‌లో అత్యంత ఆసక్తికర అనుభవం ఎదురైంది. ఎప్పటిలాగే గత శనివారం వారి టింబర్ ఎస్టేట్‌లో సిబ్బంది కలప దుంగలను కటింగ్ మిషన్‌పై ఉంచి పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక దుంగను కట్ చేయగా.. ఆ రెండు చెక్క ముక్కలపైనా మనిషి పాదాలను పోలిన ఆకృతి స్పష్టంగా కనిపించింది. ఈ దృశ్యాన్ని చూసిన కార్మికులు ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే ఈ విషయాన్ని తమ యజమాని చదలవాడ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, చదలవాడ శ్రీనివాసరావు, ఆయన సోదరుడు తిరుపతిరావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. దుంగపై ఉన్న పాదాల ఆకృతులను పరిశీలించి, అవి తమ ఇలవేల్పు అయిన తిరుమల శ్రీవారి పవిత్ర చరణాలేనని భావించి భక్తిపారవశ్యంతో సాష్టాంగ నమస్కారం చేశారు. “మా ఇలవేల్పు ఆ వెంకటేశుడే తన మహిమాన్విత చరణాలతో మా ఇంటిని పవిత్రం చేశాడు. ఇది మా పూర్వజన్మ సుకృతం. ఆ చరణాలను ఇక్కడే ఉంచి నిత్య పూజలతో ఆరాధిస్తాం” అని శ్రీనివాసరావు తెలిపారు. కాగా, తెనాలికి చెందిన చదలవాడ సోదరుల పేర్లు వెంకటేశ్వరరావు, తిరుపతిరావు, శ్రీనివాసరావు కావడం, శ్రీనివాసరావు భార్య పేరు పద్మావతి కావడం యాధృచ్ఛికమే అయినా.. తాజా ఘటనతో తమకు కలియుగ దైవం వెంకటేశ్వరుడితో ఉన్న అనుబంధం మరింత బలపడిందని వారు భావిస్తున్నారు. చదలవాడ శ్రీనివాసరావు నిర్మాత మాత్రమే కాదు... ఆయనకు భారీ స్థాయిలో కలప వ్యాపారం కూడా ఉంది.



# ఇరాన్ దాడిలో తెలంగాణ వాసికి గాయాలు

**అబుదాబి విమానాశ్రయంలో క్లీనింగ్ సెక్షన్‌లో పని చేస్తున్న రాజేశ్వర్ రావు**
**మిస్సైల్ దాడిలో ఆయన చాతి, కుడి చేతికి గుచ్చుకున్న గాజుపెంకులు**
**వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించిన అధికారులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కొనసాగుతున్న దాడుల ప్రభావం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై పడుతోంది. అబుదాబి ఎయిర్‌పోర్ట్‌పై జరిగిన దాడిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక వ్యక్తి గాయపడటం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే... రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నందెల్లి రాజేశ్వర్ రావు గత నాలుగేళ్లుగా అబుదాబి విమానాశ్రయంలో క్లీనింగ్ సెక్షన్‌లో పని చేస్తున్నాడు. నిన్న జరిగిన మిస్సైల్ దాడి సమయంలో ఎయిర్‌పోర్ట్ అద్దాలు పగిలి, ఆ గాజుపెంకులు రాజేశ్వర్‌రావు చాతి, కుడి చేతికి బలంగా తగిలాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను అక్కడి అధికారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయనను గదికి పంపించినట్లు తన సోదరుడికి సమాచారం అందించారు. అదే సమయంలో ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగిన దాడుల్లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు కూడా సమాచారం అందుతోంది. ప్రస్తుతం అబుదాబిలో విమాన రాకపోకలు నిలిచిపోవడంతో రాజేశ్వర్‌రావు అక్కడే చిక్కుకుపోయారు. తన భర్త పరిస్థితి తెలుసుకున్న భార్య మీనా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి, తన భర్తను సురక్షితంగా స్వగ్రామానికి రప్పించాలని ఆమె వేడుకుంటున్నారు.

# డిజిటల్ జనగణనకు తెలంగాణ సిద్ధం

**మే 11 నుంచి తొలి దశ**
**తెలంగాణలో జనగణన తొలి దశకు రంగం సిద్ధం**
**మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల వివరాల సేకరణ**
**దేశంలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ విధానంలో లెక్కింపు**
**సొంతంగా వివరాలు నమోదు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్**
**ఏ ఒక్క ఇల్లు వదలకుండా పక్కాగా లెక్కించాలని అధికారులకు ఆదేశాలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

దేశవ్యాప్తంగా జరగనున్న జాతీయ జనాభా గణన (జనగణన) ప్రక్రియలో భాగంగా తెలంగాణలో తొలి దశ పనులను పకడ్బందీగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లు, ఇతర కట్టడాల వివరాలను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల కార్యదర్శులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ఈసారి జనగణన ప్రక్రియలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకోనుంది. దేశ చరిత్రలోనే మొదటిసారి జనాభా లెక్కలను పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నేరుగా స్మార్ట్‌ఫోన్లలో వివరాలను నమోదు చేస్తారు. ఇది సమాచార సేకరణలో వేగాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతుంది. అంతేకాకుండా, పౌరులు తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునేందుకు “సెల్ఫ్–ఎన్యూమరేషన్” పేరిట ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా అందుబాటులోకి తేనున్నారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ మే 11కి 15 రోజుల ముందు నుంచే ప్రారంభమవుతుందని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణలో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సీఎస్ స్పష్టంగా ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం భౌగోళిక సరిహద్దులను కచ్చితంగా నిర్ధారించుకోవాలని సూచించారు. మారుమూల గిరిజన తండాలు, పట్టణాల్లోని మురికివాడలతో సహా రాష్ట్రంలోని ఏ ఒక్క కట్టడాన్ని కూడా వదిలిపెట్టకుండా జాబితాలో చేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ బృహత్కార్యక్రమం విజయవంతం కావడానికి గణకులు, పర్యవేక్షకులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జనాభా లెక్కల విభాగం రాష్ట్ర సంచాలకురాలు భారతీ హోళికెరి, డేటా సేకరణ కోసం రూపొందించిన మొబైల్ యాప్ పనితీరు, సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరి బాధ్యతలను ఆమె విశదీకరించారు. ఈ డిజిటల్ విధానం వల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడంతో పాటు, భవిష్యత్ ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# నా కొడుకు పుట్టినరోజుకు కూడా నన్ను దూరం చేశారు: బాల్క సుమన్

## ఆదిలాబాద్ జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్
## తనపై రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని మండిపాటు
## కాంగ్రెస్ నేతల కడుపు మంట తగ్గిందని వ్యాఖ్య

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసుకు సంబంధించి సుమన్ తో పాటు మరికొందరు నేతలు కూడా జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సుమన్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలీసులు తమపై లాఠీచార్జ్ చేయడమే కాకుండా, రివర్స్‌లో అక్రమ కేసులు పెట్టారని ఆయన మండిపడ్డారు. కేవలం 7 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్, మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. జిల్లా అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా, మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యక్తిగత సిబ్బందిలా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాము ఎన్నడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని, తనను జైలులో పెట్టడం ద్వారా అధికార పార్టీ నాయకుల కడుపు మంట తగ్గిందని అన్నారు. హోలీ పండుగ మరియు తన కుమారుడి పుట్టినరోజున కూడా తనను దూరంగా ఉంచారని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు.

# రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు: సీఎం రేవంత్

**నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం**
**మార్చి 6 నుంచి 99 రోజుల పాటు ‘ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమం**
**ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక**


హైదరాబాద్, జై భీమ్ న్యూస్

రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ‘ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించాం: సీఎం చంద్రబాబు

**అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం**
**గత పాలనలో పారిశ్రామిక విధ్వంసం..**
**ఇప్పుడు ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ అని వివరణ**
**పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం**
**ఏపీకి క్యూ కడుతున్న ప్రపంచ స్థాయి సంస్థలు**
**గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో భారీ కుంభకోణం**
**పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పిస్తూ నిర్ణయం**

విజయవాడ, జై భీమ్ న్యూస్



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 20 నెలల కాలంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఉద్యోగ కల్పన, వైద్య, విద్య తదితర కీలక రంగాలపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. కేవలం 20 నెలల్లోనే రాష్ట్రంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని సీఎం అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో 2.48 లక్షలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1.46 లక్షలు, వివిధ పరిశ్రమల్లో 95 వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో 64 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని గణాంకాలతో సహా వివరించారు. అలాగే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, ఇతర ప్రభుత్వ విభాగాల్లో కలిపి 30,500 ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, అంతకంటే ఎక్కువ ఉద్యోగాలను కల్పించి మాట నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక కమిటీని కూడా నియమించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డ సీఎం, 2019–24 మధ్య కాలంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్ పూర్తిగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో జాకీ, అమర్ రాజా, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల వల్ల 913 కంపెనీలు మూతపడ్డాయని ఆర్బీఐ నివేదికే స్వయంగా వెల్లడించిందని సభ దృష్టికి తెచ్చారు. గతంలో ‘ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’కు చిరునామాగా ఉన్న ఏపీని, ఇప్పుడు ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ దిశగా మారుస్తున్నామని చెప్పారు. కేవలం 26 కొత్త పాలసీలతో వేగంగా అనుమతులు ఇస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. ఇటీవల విశాఖలో జరిగిన సదస్సులో ఏకంగా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా భవిష్యత్తులో 16 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. ఎన్డీఏ కూటమి పాలనపై నమ్మకంతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయని చంద్రబాబు తెలిపారు. గూగుల్, టాటా–టీసీఎస్ వంటి దిగ్గజాలు విశాఖకు వచ్చాయని, త్వరలోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్లకు శంకుస్థాపన చేయబోతున్నామని ప్రకటించారు. అలాగే ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్, టాటా సంస్థ ద్వారా రూ.6 వేల కోట్ల పెట్టుబడితో మరో యూనిట్ రాబోతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం ఉద్ఘాటించారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఎకోసిస్టమ్, విశాఖలో ఐటీ హబ్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువత నైపుణ్యాలకు పదును పెడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామని, పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పీపీపీ అంటే ప్రైవేట్ పరం కాదని, అది ప్రభుత్వ ఆస్తిగానే ఉంటుందని స్పష్టత ఇచ్చారు. గత పాలకులు మెడికల్ కాలేజీలకు కనీసం భూమిని కూడా చూపించలేకపోయారని విమర్శించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ఇక పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించామని, సూర్యలంక, గండికోట వంటి ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖలో అతిపెద్ద కుంభకోణం జరిగిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని సీఎం మండిపడ్డారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ విచారణ జరుపుతోందని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుతం పారదర్శక విధానంతో అంతర్జాతీయ బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. విద్యా రంగంలోనూ తెలుగు భాషను కాపాడుకుంటూనే, ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# విశాఖ, అరకు ప్రజాప్రతినిధుల కుటుంబాలతో లోకేశ్ ఆత్మీయ సమ్మేళనం

విశాఖపట్నం, జై భీమ్ న్యూస్

ఉత్తరాంధ్రలోని విశాఖపట్టణం, అరకు పార్లమెంట్ నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఉల్లాసంగా సాగింది. ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ విందు కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా, ఒక కుటుంబ శుభకార్యం తరహాలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి కుటుంబానికి మంత్రి లోకేశ్ సాదర స్వాగతం పలికారు. పెద్దల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో పాటు, పిల్లలతో సరదాగా ముచ్చటించారు. బాగా చదువుకోవాలని చిన్నారులకు సూచిస్తూనే, వారితో కలిసి ఫోటోలు దిగారు. అతిథులకు మంత్రి లోకేశ్ స్వయంగా భోజనం ప్లేట్లు అందించి ఆత్మీయతను చాటుకున్నారు. విశాఖకు గూగుల్ సంస్థను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన లోకేశ్ ను ఈ సందర్భంగా నేతలు ప్రత్యేకంగా అభినందించారు. ‘వైజాగ్’ స్పెల్లింగ్‌లో ‘జీ’ అక్షరాన్ని గూగుల్ లోగోతో డిజైన్ చేసిన ఫోటో ఫ్రేమ్‌లను బహూకరించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఇదే సమయంలో, నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించి ఆయా ప్రజాప్రతినిధులు గతంలో ఇచ్చిన వినతుల తాలూకు ‘గ్రీవెన్స్ స్టేటస్ రిపోర్టు’లను లోకేశ్ వారికి అందజేశారు. అలాగే విందుకు హాజరైన సోదరీమణులకు మంగళగిరి చేనేత కళాకారులు నేసిన పట్టుచీరలను చిరుకానుకగా అందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా



# ఓటీటీకి అనశ్వర రాజన్ హిట్ మూవీ!

అనశ్వర రాజన్ .. మలయాళంలో మంచి క్రేజ్ ఉన్న హీరోయిన్. మలయాళంలో ఆమె చేసిన సినిమాలకి ఓటీటీలోను మంచి ఆదరణ లభించడంతో, తెలుగు వైపు నుంచి కూడా ఆమెను అభిమానించేవారున్నారు. 'ఛాంపియన్' సినిమాతో ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చేసింది కూడా. అలాగే కోలీవుడ్ ఎంట్రీని కూడా పూర్తి చేసేసింది. జీవీ ప్రకాశ్ కుమార్ తో ఆమె చేసిన 'లక్కీ సూపర్ స్టార్' రీసెంటుగా ఓటీటీలోకి వచ్చింది. ఇక అభిషన్ జీవింత్ జోడీగా ఆమె చేసిన 'విత్ లవ్' సినిమా ఇప్పుడు ఓటీటీకి రావడానికి రెడీ అవుతోంది. అభిషన్ జీవింత్ పేరు చెప్పగానే గతంలో అతను దర్శకత్వం వహించిన 'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమా గుర్తుకు వస్తుంది. చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయాన్ని అందుకున్న సినిమా అది. అలాంటి అభిషన్ జీవింత్, ఈ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. అతని సరసన అనశ్వర కథానాయికగా నటించిన ఈ సినిమా, ఫిబ్రవరి 6వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను 'నెట్ ఫ్లిక్స్' వారు సొంతం చేసుకున్నారు. ఈ నెల 6వ తేదీ నుంచి ఈ సినిమాను అందుబాటులోకి తీసుకుని రానున్నారు. మదన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను, సౌందర్య రజనీకాంత్ నిర్మించారు. పెళ్లి చూపులలో భాగంగా మోనీషాను సత్య కలుసుకుంటాడు. గతంలో తాము ఒకే స్కూల్ లో చదువుకున్నామనే విషయాన్ని అప్పుడే వాళ్లు గ్రహిస్తారు. ఆ స్కూల్ కి వెళ్లి పాత ఫ్రెండ్స్ ను కలవాలని అనుకుంటారు. ఆ తరువాత ఏం జరుగుతుంది? అనేది కథ.

# తన సెకండ్ ఇన్నింగ్స్ పై లయ కీలక వ్యాఖ్యలు

**రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ వెండి తెరపై మెరుస్తున్న లయ**
**ఈ నెల 6న విడుదలవుతున్న 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' మూవీ**
**పవర్‌ఫుల్ రోల్స్ చేయాలని ఉందన్న లయ**



టాలీవుడ్‌లో హోమ్లీ ఇమేజ్‌తో మెప్పించిన నటి లయ, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ వెండితెరపై మెరవనున్నారు. శివాజీతో కలిసి ఆమె నటించిన డార్క్ కామెడీ క్రైమ్ థ్రిల్లర్ 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ఈ నెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రమోషన్స్‌లో లయ తన కొత్త ఇన్నింగ్స్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమాలో తన పాత సాఫ్ట్ ఇమేజ్‌కు భిన్నంగా 'ఉత్తర' అనే స్వార్థపరురాలైన భార్య పాత్రలో కనిపిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. భర్తను (శివాజీ) ముప్పుతిప్పలు పెట్టే ఈ పాత్ర, కథలో చాలా కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. కేవలం ఏడుపుగొట్టు పాత్రలకే పరిమితం కాకుండా, సెకండ్ ఇన్నింగ్స్‌లో పవర్‌ఫుల్ రోల్స్ చేయాలని ఉందని ఆమె ఆకాంక్షించారు. ప్రస్తుతం జగపతిబాబుతో కలిసి 'వదలా' అనే సైకలాజికల్ థ్రిల్లర్‌తో పాటు, శ్రీకాంత్‌తో ఒక సోషియో ఫాంటసీ చిత్రంలో కూడా నటిస్తున్నట్లు తెలిపారు. కథలో బలం ఉంటే చిన్న పాత్రలకైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు. ఈటీవీ విన్, శివాజీ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని పంచుతుందని ధీమా వ్యక్తం చేశారు.



# జూమ్ చేసి హీరోయిన్ల ఫొటోలు తీయడమేమిటి?: నటి సప్తమి గౌడ ఆగ్రహం

పబ్లిక్ ఈవెంట్‌లలో పాల్గొంటున్న సినీ నటీమణులను అభ్యంతర కోణాల్లో ఫొటోలు, వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టు చేస్తున్నారని ప్రముఖ కన్నడ నటి సప్తమి గౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుచిత కోణాల్లో జూమ్ చేసి పోస్టు చేయడం సరికాదని ఆమె కొంతమంది ఫొటో, వీడియో గ్రాఫర్లపై మండిపడ్డారు. ఇటీవల విడుదలైన ది రైజ్ ఆఫ్ అశోకలో సప్తమి గౌడ నటించారు. తాజాగా ఆమె సామాజిక మాధ్యమం వేదికగా నటీమణులను అనుచితంగా చూపిస్తూ చేస్తున్న పోస్టులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నటీమణుల శరీరాలకు సంబంధించిన ఫొటోలను, వీడియోలను పెడుతూ కొందరు వ్యక్తులు అనుసరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని అన్నారు. ఇది మహిళలను అవమానించడమేనని పేర్కొన్నారు. మేం మా నటన ద్వారా అలరించడానికి మాత్రమే సినిమాల్లో ఉన్నామని అన్నారు. ఉద్దేశపూర్వకంగా వీడియోలను, ఫొటోలను జూమ్ చేసి పోస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈవెంట్‌లను కవర్ చేసే వారు కూడా తమ వృత్తికి గౌరవం ఇచ్చేలా వ్యవహరించాలని సూచించారు. తద్వారా వారు తమ మర్యాదను కాపాడుకోవాలని అన్నారు. ఈ విషయంలో ప్రతి నటీమణికి తాము అండగా ఉంటామని, పరస్పరం మద్దతుగా నిలుస్తామని అన్నారు. నటీమణుల పట్ల అనుచితంగా ఉన్న కొంతమందికి వ్యతిరేకంగా అందరూ అండగా నిలవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై రుక్మిణి వసంత్, ఆషికా రంగనాథ్ కూడా తీవ్రంగా స్పందించారు. నటీమణుల శరీరాలను జూమ్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని సామాజిక మాధ్యమ వేదికగా ప్రశ్నించారు. పరిశ్రమలో ఉన్న మహిళలందరూ ఈ సమస్యపై గొంతు విప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. కొందరు వ్యక్తులు అనుసరిస్తున్న తీరు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అవయవాలను జూమ్ చేసి తీయడం ఇతరుల గౌరవానికి భంగం కలిగించడమే అన్నారు. వృత్తి ధర్మాన్ని పాటించడం, కనీస మర్యాద, సభ్యతను మీ నుంచి మేం కోరుకుంటున్నం అని పేర్కొన్నారు.